తొలిరోజు నిల్..

ఒక్కటి కూడా దాఖలు కాని నామినేషన్లు..
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- వంద మీటర్ల వరకు పోలీసు బందోబస్తు

నామినేషన్ల స్వీకరణ శుక్రవారం నుంచి పారంభంకాగా భద్రాచలం, అశ్వారావుపేట, పినపాకలో ఒక్క నామినేషన్‌కూడా నమోదు కాలేదు. ఈ మేరకు అధికారికంగా రిటర్నింగ్ అధికారి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించారు. అధికారులు రిటర్నింగ్ కార్యాలయాల వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శాంతిభద్రతల నిమిత్తం పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

భద్రాచలం: భద్రాచలం నియోజవర్గంలో ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని భద్రాచలం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఆర్డీఓ మంగీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియమ నిబంధనలకు లోబడి నామినేషన్లను స్వీకరించటం జరుగుతుందని, 10వ తేదీ వరకు స్వీకరణ,13 వరకు పరిశీలన, 15 వరకు ఉపసంహరణ ఉంటుందని వెల్లడించారు.

అశ్వారావుపేట: శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని అదనపు కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పర్సా రాంబాబు తెలిపారు. కాగా నోటిఫికేషన్ విడుదల చేసి, రిటర్నింగ్ కార్యాలయ నోటీసు బోర్డ్ నందు ప్రదర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తొలి రోజు నామినేషన్లు దాఖలు కాలేదని తెలిపారు. అనంతరం రిటర్నింగ్ కార్యాలయం వద్ద బారికేట్లను, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఏఆర్‌ఓ కృష్ణప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: పినపాక నియోజకవర్గంకు చెందిన ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి ధృవీకరించారు. అంతకు ముందు నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్, డీఎస్పీ రాఘవేందర్‌రావు పరిశీలించగా, పోలీసులు తహసీల్దార్ కార్యాలయానికి 100 మీటర్ల వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అశ్వాపురం సీఐ రవీందర్, బయ్యారం సీఐ శివప్రసాద్, ఎస్‌ఐలు శ్రీనివాస్, ఎస్‌ఐ రాజేశ్‌లు భద్రత నిర్వహించారు.



భద్రాచలం: భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం


అశ్వారావుపేట: నోటీస్‌బోర్డ్‌లో నోటిఫికేషన్‌ను ప్రదర్శిస్తున్న రిటర్నింగ్ అధికారి పర్సా రాంబాబు


మణుగూరు టౌన్: తహసీల్దార్ కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు

క్లుప్తంగా

కమ్యూనిస్టులతోనే మన్యానికి మనుగడ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని పార్టీ నాయకుడు జీఎస్ శంకర్‌రావు కోరారు. శుక్రవారం స్థానిక చందర్‌రావు భవన్లో ఎన్నికల వ్యూహాలు, ఎత్తుగడలు అనే అంశంపై జరిగిన స్టడీ సర్కిల్‌లో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సీపీఎం పాలనలోనే అభివృద్ధి జరిగిందన్నారు. అధికారం ఉంటే అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పి పదవిలోకి వచ్చిన వారు చేసిన అభివృద్ధేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా జిల్లా కమిటీ సభ్యురాలు మలపాటి రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకటరామారావు, నాదెండ్ల లీలావతి, సంతోష్ కుమార్, సభ్యులు లక్ష్మణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన సదస్సు

ములకలపల్లి: సెర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఓటర్లు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం రవీందర్, సీసీలు కే.వెంకటేశ్వర్లు, ఉపేందర్. పి.నర్సింహారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పోడు రైతులకు రుణాలివ్వాలి

ములకలపల్లి : ఎన్నికల నియమావళితో సంబంధం లేకుండా పోడు పట్టాలకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ములకలపల్లి సబ్‌డివిజన్ కార్యదర్శి కుంజా కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల పోడు సాగుదారులకు పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని, కోడ్ సాకుతో బ్యాంకర్లు రుణాలు నిలిపి వేశారని తెలిపారు. వ్యవసాయ సీజన్ నేపథ్యంలో రైతుల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఆయన పేర్కొన్నారు.

క్రమబద్ధీకరణను మేనిఫెస్టోలో చేర్చాలి

మణుగూరు రూరల్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరణ అంశాన్ని బీఆర్ఎస్ మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో ఎంపీ మాలోత్ కవితకు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇఫ్టూ అనుబంధ జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి నాసర్‌పాషా మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కార్మికులతో పాటు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్య సాధనలో తమ వంతు కృషి చేస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు గురుమూర్తి, శివరామకృష్ణ, దేవేందర్, వీర్రాజు, కిషోర్, శంకర్ పాల్గొన్నారు.

సమన్వయంతో గెలుపునకు కృషి చేద్దాం


కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

కరకగూడెం: సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేద్దామని పార్టీ మండలాధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని 16 పంచాయతీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కోసం పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను గడపగడపకు తెలియజేయలని సూచించారు. అనంతరం పార్టీ కరపత్రాలును నాయకులకు అందజేశారు. భట్టుపల్లి, సర్పంచ్‌లు తోలెం నాగేశ్వరరావు, పోలేబోయిన శ్రీవాణి, చిరుమల్ల ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య. నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, మండల కార్యదర్శి షేక్ రఫీ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

ఆరుగ్యారంటీలపై విస్తృత ప్రచారం..

దుమ్ముగూడెం: కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా ఆధ్వర్యంలో మండలంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని కే.లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరుగ్యారంటీ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే..


ప్రచారం చేస్తున్న వెంకట్రావు

చర్ల రూరల్: నియోజకవర్గంలోని ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్‌యస్ పార్టీని గెలిపించి తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని బీఆర్ఎస్ భద్రాచలం అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండలంలోని సరిహద్దు తిప్పాపురం గ్రామం నుంచి పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనని గెలిపిస్తే వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లను ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గంలోని గ్రామాల సమస్యలను ఏనాడు ప్రభుత్వం దృష్టి తేలేదన్నారు. శివలింగాపురం గ్రామంవద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు వంద కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, పరుచూరి ప్రేమ్‌చందు, మానె రామకృష్ణ, ప్రచార కార్యదర్శి కొటేరు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ గీద కోదండ రామయ్య, సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, మహిళా అధ్యక్షురాలు పోలూరి సుజాత, సోయం కృష్ణవేణి, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, నాయకులు రాము, బండి వేణు, దొడ్డి తాతారావు, తోటమళ్ల వరప్రసాద్, యస్దీ అజీజ్, కొనరాజు రాజా, ఆలం ఈశ్వర్, పంజారాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం..

కరకగూడెం: బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల సోమయ్య అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగాలంటే రేగాను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మండల ఇన్‌చార్జ్ రావుల శ్రీనివాస్, నాయకులు బుడగం రాము, చిట్టి సతీష్, దిలీప్, కటకం లెనిన్, సోషల్ మీడియా అధ్యక్షుడు చిట్టిమల్ల ప్రవీణ్, కొంపెల్లి సుధాకర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మైప ముకుందరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నిట్టా ఏడుకొండలు, సర్పంచ్ తోలేం సావిత్రి సారయ్య, నిట్టా ప్రభాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాయం రాజబాబు పాల్గొన్నారు.

ములకలపల్లి : మండలంలో బీఆర్ఎస్ నాయకులు మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. మండలాధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, గ్రామశాఖ అధ్యక్షుడు బిక్కుమళ్ల సుధాకర్, నాయకులు పుష్పాల చందర్‌రావు. శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, కొండవీటి రాజారావు, గోలి రమణ, పుష్పాల సాయి, కొట్టే శేషు, కాళనర్సింహారావు, మోట రవి తదితరులు పాల్గొన్నారు.


దుమ్ముగూడెం: బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని మండలాధ్యక్షుడు అన్నె సత్యనారయణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసు లక్ష్మీ, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు జానిపాషా, తునికి కామేష్, అపక వీర్రాజు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఇర్పా చంటి, సర్పంచులు కాటిబోయిన వెంకటేశ్వర్లు, సోడే కొండయ్య, తెల్లం రామకృష్ణ, సరియం సీతారాం పాల్గొన్నారు.

కుమురం భీం ఆశయసాధనకు కృషి

గుండాల: కుమురం భీం ఆశయాలు, హక్కుల సాధనకు కృషి చేయాలని ఏఐడబ్ల్యూసీపీ జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆళ్లపల్లి మండలం మర్కోడులో కుమురం భీమ్ వర్ధంతి సందర్భం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాయం రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదివాసీలపై నిజాం సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన భీం చరిత్రలో నిలిపోయారన్నారు. 2005కు ముందు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలివ్వాలని, అటవీ హక్కుల పట్టాలు ఇచ్చిన వారందరికీ రైతుబంధు, రైతు భీమా, పంట రుణాలు, పంట నష్ట పరిహారం వంటి పథకాలాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరం రాంబాబు, యర్రయ్య, నాగేశ్వరరావు, కిషన్, వసంత రావు, జోగయ్య, కల్తీ వసంతరావు, వెంకన్న, ముని, రవీందర్, బాలకృష్ణ, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

శబరిమలైకు ప్రత్యేక బస్సులు


గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న డీఎం స్వామి

మణుగూరు రూరల్: అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ మణుగూరు డిపో నుండి అద్దెకు ఆర్టీసీ బస్ సర్వీసులను నడపనున్నట్లు డిపో మేనేజర్ స్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... డిసెంబర్, జనవరి నెలల్లో శబరిమలై వెళ్లేందుకు బస్సులు తిప్పుతున్నట్టు తెలిపారు. ఈ సౌకర్యం కోసం భక్తులు ముందుగా బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న వారిలో ఐదుగురికి ఉచిత ప్రయాణం కల్పించనున్నామన్నారు. ఒకటి కంటే ఎక్కువ బుక్ చేసిన వారికి ప్రయాణ రోజుల్లో రోజుకు రూ.300 చొప్పున పారితోషకం ఇవ్వనున్నట్లు తెలిపారు.

హైర్ బస్‌డ్రైవర్లకు గుర్తింపు కార్డులు...

హైర్‌బస్ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ టి.స్వామి చేతుల మీదుగా హైర్ బస్ డ్రైవర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ప్రమాణికుల భద్రత బస్సు డ్రైవర్ల బాధ్యత అన్నారు. ప్రతీ డ్రైవర్ ఉత్తమ డ్రైవింగ్ లక్షణాలను అలవర్చుకుని రోడ్లపై అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ బస్సులను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సీఐ కనకదుర్గ, ఏఎంఎఫ్ మూర్తి, స్టోర్ ఇన్‌చార్జ్ గణేష్, డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ లూర్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక


శిరీషాను అభినందిస్తున్న అధ్యాపకులు

బూర్గంపాడు: మండల పరిధిలోని నకిరిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని భూక్యా శిరీషా రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైంది. ఇటీవల ఖమ్మంలో జరిగిన 67వ పాఠశాలల అండర్-14 క్రీడాపోటీల్లో బాలికల విభాగంలో శిరీషా అత్యంత ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. జనగాం జిల్లా పాలకుర్తిలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో ఆమె పాల్గొననుంది. ఈ మేరకు శుక్రవారం ప్రధానోపాధ్యాయులు విజయకాంతారావు, పీఈటీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్థికసాయం

అశ్వాపురం: మండలంలోని మెండికుంటలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎడ్ల సంతోష్‌రెడ్డి కుటుంబానికి శుక్రవారం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.40 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యాక్రమంలో కొల్లు మల్లారెడ్డి, మర్రి మల్లారెడ్డి, తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ముసుకు శ్రీనివాస్‌రెడ్డి, కందాల వెంకటరెడ్డి, సూరకంటి ప్రభాకర్, పినికేశి సుధాకర్‌రెడ్డి, ముసుకు వీరారెడ్డి, రణబోతుల రామిరెడ్డి, ఎడ్లా ప్రతాపరెడ్డి, కొల్లు చినమల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా రాఘవులు


ఎంపీ నామాతో రాఘవులు

చండ్రుగొండ : బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా దామరచర్ల గ్రామానికి చెందిన సంగొండి రాఘవులును నియమించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రకటించారు.

పార్టీ సభ్యత్వానికి రాజీనామా

కరకగూడెం: మండలంలోని సమత్ భట్టుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ పూనెం శంకరయ్య పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు.

బీజేపీకి మాజీ ఎంపీటీసీ..

బూర్గంపాడు: మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఝెన్నం వెంకటేశ్వర నాయుడు తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంపించారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసిన భూక్యా సీతారామ్‌నాయక్ వంటి నాయకులను విస్మరించి పార్టీలో లేనివారికి టిక్కెట్ ఇవ్వటం దారుణమన్నారు.

సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు

మణుగూరు రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కార్మికుల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం మణుగూరు ఏరియాలోని ఓసీ2లో సింగరేణి కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రేగా కాంతారావు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంస్థ పాటుపడుతోందన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి సింగరేణి కార్మిక లోకమంతా అండగా నిలుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కార్మికులను కోరారు. అనంతరం మండలంలోని పలువురు మృతిచెందగా మృతదేహాలను రేగా కాంతారావు సందర్శించి నివాళులర్పించారు బాధితకుటుంబాలను పరామర్శించారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వి ప్రభాకర్‌రావు, జెడ్పీటీసీ పోశం నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

ఎమ్మెల్యే మెచ్చా విస్తృత ప్రచారం

అశ్వారావుపేట: నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అశ్వారావుపేట, రామన్నగూడెం, దిబ్బగూడెం, మల్లాయిగూడెం, పండువారిగూడెం, కొండతోగు, అనంతారం, గాండ్లగూడెం, బచ్చువారిగూడెం, పీప్రాజెక్ట్, నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో రోడ్ షోలు నిర్వహించి, ఇంటింటి ప్రచారం చేశారు. రామన్నగూడెంలో కార్యకర్తలతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రవికిరణ్‌తో ఎమ్మెల్యే భేటీ

అశ్వారావుపేట : మాజీ ఎంపీటీసీ కొల్లి రవికిరణ్‌తో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు భేటీ అయ్యారు. గురువారం బీఆర్ఎస్ ప్రచారం ముగించిన అనంతరం రవికిరణ్ ఇంటికి వెళ్లి సమావేశమయ్యారు. ఎన్నికల వేళ రవికిరణ్‌తో మెచ్చా సమావేశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.


నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

అశ్వాపురం: అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం అశ్వాపురంలోని తుళ్లూరి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మండల కాంగ్రెస్ ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 5 నుంచి గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన పథకాలన్నీ గతంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసినవేనన్నారు. 10న పాయం నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి, ఆనందాపురం గ్రామానికి చెందిరన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, పీసీసీ ఇన్‌చార్జి కాటబోయిన నాగేశ్వరరావు, నాయకులు గాదె కేశవరెడ్డి, తూము వీరరాఘవులు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు షర్ఫుద్దీన్, నెల్లిపాక సింగిల్ విండో చైర్మన్ తుక్కాని మధుసూదన్‌రెడ్డి, మొండికుంట, మల్లెలమడుగు ఎంపీటీసీలు కమటం నరేశ్, బేతం రామకృష్ణ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముత్తినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. అనంతరం మండలంలోని మొండికుంటలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయన్ని ప్రారంభించారు.

మణుగూరు టౌన్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టుమల్లారం, కమలాపురం గ్రామాల్లోని 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పట్ల ఆకర్షితులై పార్టీలోకి చేరగా, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాయం వెంకటేశ్వర్లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పాత ఆంధ్రాబ్యాంక్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు.


మాట్లాడుతున్న తుళ్లూరి బ్రహ్మయ్య

సమస్యలపై నిరంతర పోరాటం


దుమ్ముగూడెం: మాట్లాడుతున్న కనకయ్య


దుమ్ముగూడెం: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ములకపాడు పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోడు భూముల విషయంలో పార్టీ చేసిన పోరాట ఫలితంగానే నేడు పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తునికాకు బోనస్ ప్రజలకు ఇప్పించడంలో పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, నాయకులు యలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్, బి.రమేష్, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, వెంకటేశ్వర్లు, మధు, మర్మం సమ్మక్క పాల్గొన్నారు.

చర్ల: రానున్న ఎన్నికల్లో సీపీఎం ఓటేసి గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సత్యనారాయణపురంలో పోడు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడిగా పేదలు, గిరిజనుల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుంది సీపీఎం అన్నారు. నాయకులు సత్రపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, తాటి నాగమణి, బందెల చంటి, లక్ష్మీనర్సు, నాగేశ్వరరావు, రవి, లక్ష్మయ్య, కాంతయ్య, సీతయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

దుమ్ముగూడెం: మండలంలోని పలు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. కమలాపురం సర్పంచ్ కొమరం బాలరాజు, రామచంద్రునిపేట సర్పంచ్ కొర్సా అశ్విని, ఉప సర్పంచ్‌లు కొర్సా జంపన్న, కొమరం వెంకటేష్‌లతో పాటు పలువురు వార్డు సభ్యులు పార్టీలో చేరగా పొదెం వీరయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, నాయకులు తెల్లం హరికృష్ణ, బత్తుల శోభన్‌బాబు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ వైస్ సర్పంచ్ , ఇన్‌ఛార్జ్ సర్పంచ్ సున్నా బసవయ్య గురువారం రాత్రి ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పర్సా వెంకటేశ్వర్లు, రమణ, రాము, లక్ష్మారెడ్డి, నాగేశ్వరరావు, నారాయణ, హనుమంతరావు పాల్గొన్నారు.




దుమ్ముగూడెం: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య


అన్నపురెడ్డిపల్లి: పొంగులేటి సమక్షంలో..

కవలల జననం

చర్ల రూరల్: చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు శుక్రవారం రాళ్లపురం గ్రామానికి చెందిన మడివి లలిత ఆడ కవల పిల్లలకు జన్మనిచ్చింది. తన నాల్గో కాన్పులో కవల పిల్లలకు జన్మనిచ్చిన తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్టు వైద్యులు పి.కాంత్, పి.జగన్ తెలిపారు. ఎలాంటి ఆపరేషన్ లేకుండా సాధారణ కాన్పులో పురుడిపోసి తల్లీబిడ్డలను కాపాడిన వైద్యులు, సిబ్బందిని డీసీహెచ్ రవిబాబు, డీఎంహెచ్‌ఓ శిరీష అభినందించారు.


కవలలతో తల్లి, సిబ్బంది